ప్రభాత

# ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 174 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 4 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# దామోదర్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి



### కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో

..మిగతా 2లో



### సోదరభావాన్ని పెంపొందించే వేడుక ‘అలయ్ బలయ్’

#### రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం) సోదరభావాన్ని పెంపొందించే వేడుక ‘అలయ్ బలయ్’ అని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. హైదరాబాద్‌లో ఈ పండుగ ఎంతో ఉత్సాహంగా నిర్వహించనున్నారని తెలిసి సంతోషించానని పేర్కొన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏటా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలుపుతూ రాష్ట్రపతి సందేశ మిచ్చారు. “తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింపజేయడానికి బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ పండుగను ప్రారంభించారు. ఇది సోదరభావాన్ని పెంపొందించే వార్షిక సాంస్కృతిక ఉత్సవం. అన్నివర్గాల ప్రజలను ఒక్కచోట చేర్చి తెలంగాణకు చెందిన గొప్ప సంస్కృతిని ప్రదర్శిస్తోంది. ప్రజల్లో ఐక్యత, సమాజ విలువలను వ్యాప్తి చేసేందుకు ఓ సామాజిక సమావేశంగా ఇది ఉపయోగపడుతోంది. అలయ్ బలయ్ వేడుకలు ఘనంగా జరగాలని కోరుకుంటున్నాను” అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా..

# అలయ్ బలయ్..



- అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్
- కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు
- ఎక్కడో ఏదో జరిగిందని.. ఇక్కడా జరుగుతుందటే పొరపాటు
- భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య
- దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన

హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం)

వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన ’అలయ్ బలయ్’ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు

..మిగతా 2లో



# దసరా కిక్కు

### పండగతో భారీగా మద్యం అమ్మకాలు

హైదరాబాద్, అక్టోబర్ 3 (ప్రభాత ఉదయం) తెలంగాణలో మద్యం విక్రయాలు భారీగా పెరిగాయి. దసరా కిక్కు ఇచ్చింది. అక్టోబర్ 2న దసరా రావడంతో ముందస్తుగానే 30, 1 తేదీల్లో భారగా మద్యం విక్రాయలు జరిగాయి. ఈ ఏడాది సెప్టెంబరులోనే రూ.3,046 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబరు 29న రూ.278 కోట్లు, 30న రూ.333 కోట్లు, అక్టోబర్ 1న రూ.86.23 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ 3 రోజుల్లోనే 60 నుంచి 80శాతం వరకు అమ్మకాలు పెరిగాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు.. రాష్ట్ర వ్యాప్తంగా 29.92 లక్షల కేసుల లిక్కర్, 36.46 లక్షల కేసుల బీర్లు విక్రయించారు. గతేడాదితో పోలిస్తే 7శాతానికిపైగా మద్యం విక్రయాలు పెరిగాయి. మద్యం సేల్స్ పెరగడంతో ఎక్సైజ్ శాఖకు రాబడి పెరిగింది.

## నేడు హోంశాఖ మాజీ మంత్రి

# పట్లోళ్ల ఇంద్రారెడ్డి 71వ జయంతి

బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం) : హోం శాఖ మాజీ మంత్రి, రంగారెడ్డి జిల్లా ముద్దుబిడ్డ దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి 71 వ జయంతి వేడుకలను ఈ నెల 4వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ లో ఘనంగా నిర్వహించడానికి ఆయన అభిమానులు సన్నాహాలు చేస్తున్నారు. చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో జన్మించి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లా






మాజీ హోంమంత్రి దివంగత పట్లోళ్ల ఇంద్రారెడ్డి

కాలేజ్ ప్రెసిడెంట్ ఎన్నికై విద్యార్థి జీవితం నుంచే రాజకీయాల పట్ల ఆకర్షితులై పేదల కోసం పరితపించే నాయకునిగా రంగారెడ్డి జిల్లాలో ఆయన పేరు తెచ్చుకున్నారు. నాలుగు పర్యాయాలు చేవెళ్ల ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు. కార్మిక, క్రీడలు యువజన సర్వీసుల శాఖ, విద్య , హోంశాఖ మంత్రులుగా ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు అందించారు. వామపక్ష భావాలు కలిగిన




జీవిత భాగస్వామి మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తో ఇంద్రారెడ్డి

ఇంద్రారెడ్డి నిత్యం పేద ప్రజల కోసం పరితపించేవారు. నేడు రంగారెడ్డి జిల్లాలో ఉన్న అనేకమంది నాయకులను ఆయన తయారు చేశారు. ఇంద్రన్నగా రంగారెడ్డి జిల్లా ప్రజల గుండెల్లో నేటికీ చిరస్మరణీయుడుగా ఉన్న పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా వాడవాడల ఘనంగా నిర్వహించడానికి ఆయన అభిమానులు సన్నహాలు చేస్తున్నారు.

## చెడుపై మంచి సాధించిన

# విజయానికి ప్రతీక విజయదశమి

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి, బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి లను కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బీ ఆర్ ఎస్ నాయకులు

### దసరా ప్రజలందరికీ జీవితంలో సంతోషం నింపాలి..

### మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

### సబితా ఇంద్రారెడ్డికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎస్.వెంకటేష్

రాజేంద్రనగర్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం) అమ్మవారి ఆశీస్సులతో భారాస పార్టీ తరపున ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగించాలని మాజీమంత్రి,మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,లు అన్నారు.విజయదశమిని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ మంత్రి సబితారెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విజయదశమి పర్వదినం చెడుపై మేలు సాధించిన రోజు అని వ్యాఖ్యానించారు.ఈ పవిత్ర దినం ప్రజలందరికీ స్ఫూర్తినిస్తూ,ప్రతి ఇంటా ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం నిండాలని మనసారా కోరుకుంటున్నట్లు వివరించారు."ఈ పండుగ సన్మార్గం,సత్యం, సద్బుద్ధికి చిహ్నం.శ్రీసీతారాముల ఆశీస్సులతో ప్రతి ఇంటా ధర్మం,శాంతి,సమృద్ధి వెల్లివిరియాలి,"అని సబితారెడ్డి ఆకాంక్షించారు.తెలంగాణ ప్రజలందరికీ మంచి జరగాలని,సుఖశాంతులు కలగాలని ఆశిస్తున్నామని సూచించారు.ఈ పండుగ ప్రతి ఒక్కరికీ విజయం,శుభఫలితాలను అందించాలని సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ సుభాష్ రెడ్డి,దారమోని రమేష్ ముదిరాజ్,లక్ష్మీరాజ్,నోముల రాము యాదవ్,రాజేష్ యాదవ్,గుమ్మడి కుమార్,ఈర్లపల్లి ప్రవీణ్,జి.రాజు,చికెన్ రాజు,శ్రీకాంత్ రెడ్డి,రాజ్ కుమార్,ప్రదీప్,అశోక్ కుమార్,లయన్ కార్తీక్,సునీల్,వెంకటరమణ,పోతురాజు రమేష్,శివారెడ్డి,బాలాజీ,నరేష్,అనిల్, శ్రీకాంత్,నాని,రమేష్,చింటూ,తదితరులు పాల్గొన్నారు.

# దసరా వేడుకలలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి




నగరంలోని హైటెక్స్‌లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై తిరిగి న్యూ ఢిల్లీ వెళుతున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు బేగంపేట విమానాశ్రయం లో వీడ్కోలు పలుకుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



పల్లె చెరువు వద్ద జరిగిన జమ్మి పూజ, రావణ దహనం కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ నియోజకవర్గ మైలర్ దేవ్ పల్లి పరిధిలోని పల్లెచెరువు కట్ట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో, మధుబన్ కాలనీ లో విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో నిర్వహించిన రావణ దహనం, జమ్మి చెట్టు పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు . కమిటీ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, చెడు పై మంచి, అధర్మం పై ధర్మం సాధించిన విజయమే విజయ దశమి అని తెలియజేస్తూ ముందుగా ప్రజలందరికీ దసరా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పెద్ద ఎత్తున్న బతుకమ్మ సంబరాలలో మహిళలు ఆటపాటలతో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు . పాల పిట్టను చూపిస్తూ ఎగురవేయడం జరిగింది. ఈ విజయ దశమి నాడు ప్రజలందరికీ తాము చేపట్టే పనుల్లో సకల విజయాలు.. ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని ఆ జగన్మాతను ప్రార్థిస్తున్నాను అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



బీజేపీ సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లను సన్మానించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మైలార్ దేవుపల్లి డివిజన్ బి1 బీజేపీ అధ్యక్షుడు గోద పాండు యాదవ్

### శుభాకాంక్షలు తెలిపిన గోద పాండు యాదవ్

రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి లను వారి నివాసం



లో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ డివిజన్ కి సంబంధించిన ముఖ్య నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నిత్యం ఎల్లప్పుడూ ప్రజల సేవ లో ముందుంటూ ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున యువ నాయకులు అన్నగారు నిండి నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవితాంతం సంతోషంగా ఉండాలని ఆ భగవంతున్ని కోరుతూ మా భుజం తట్టి ముందుకు నడిపిస్తున్న అన్న గారికి మరొకసారి దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న, మన్మోహన్ రెడ్డి భూషణ్, రామకృష్ణ, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




పార్లమెంట్ మాజీ సభ్యులు, దళిత నేత వి.తులసిరాంకు నివాళులు అర్పిస్తున్న నాయకులు

# రాజేంద్రనగర్‌లో పార్లమెంటు మాజీ సభ్యులు వి.తులసీ రామ్ జయంతి

బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం) : పార్లమెంటు మాజీ సభ్యులు, దళిత నేత, తుది శ్వాస విడిచే వరకు దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు వి తులసి రామ్ జయంతి వేడుకలను శుక్రవారం రాజేందర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఆయన చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో తులసీ రామ్ మనవడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్రీ లలిత్ నందా, పంబాల రాజు , ఎన్. రాధాకృష్ణ, వేము వందనం, దాసరి రమేష్, మంత్రి చంద్ర శేఖర్, శ్రీకాంత్, పత్యార నరసింహ , పచ్చ నరసింహ, పత్యార రాజు, వి ప్రీతం , గొడుగు సంజీవ, క్యాసారం శంకర్ రావు, మంగళారం శ్రీనివాస్, మల్కారం ప్రసాద్, పెంటయ్య, జంగయ్య, మోహన్, శివ, కాంగ్రెస్ నాయకులు నయీం, ముదుమాల శ్రీకాంత్, చెరుకుల రవి, శంకర్ యాదవ్, నికిల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా.. అలయ్ బలయ్..

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడారు. తొలుత వెంకయ్యనాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు

అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు.

ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

### అలయ్ బలయ్‌కు ప్రముఖుల రాక.. తెలంగాణ వంటకాలతో రుచి

'అలయ్ బలయ్' ప్రారంభమైంది. ఏటా దసరా మర్నాడు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, భాజపా ఎంపీ లక్ష్మణ్, ప్రముఖ సినీనటులు నాగార్జున, బ్రహ్మానందం, ఎమ్మెల్యే సుజనాచౌదరి, సీపీఐ నేత నారాయణ, తెజస నేత ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ, కల్వకుంట్ల కవిత తదితరులు హాజరయ్యారు. దత్తాత్రేయ వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ మొదల్కొంది. ఎంతో ఉత్సాహంగా సాగింది. తెలంగాణ వంటలను ఆహుతులకు రుచి చూపించారు.

# "విజయదశమితో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



శ్రీ వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తుల ఊరేగింపులో పాల్గొన్న నాయకులు



విజయదశమి సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామ నాయకులు, ప్రజలు

### మాజీ సర్పంచ్ ఎం భీమ్ రెడ్డి

### రామకృష్ణాపురం గ్రామంలో భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

కొత్తకోట, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) విజయదశమి పర్వదినంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కొత్తకోట మండలం లోని రామకృష్ణాపురం గ్రామం మాజీ సర్పంచ్, మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామంలో విజయదశమి( దసరా ) పండుగ సందర్భంగా గ్రామస్థులతో కలిసి శమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ దసరా వేడుకల్లో మాజీ సిడిసి చైర్మన్ ములమల్ల చంద్రశేఖర్ రెడ్డి, గ్రామం నాయకులు మూలమల్ల బాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాములు మాజీ సర్పంచ్ బుచ్చన్న, మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ,మూలమల్ల యుగంధర్ రెడ్డి , ఆలయ అర్చకులు పరమేష్, జగదీష్ , మధుగం పెద్ద రాములు, జయరాజు , బండారు నరసింహ, బత్తుల భారతి తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి ఉద్యోగం సాధించిన మేకల సూర్య ప్రకాశ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఐ జి రమేష్ రెడ్డి



గ్రూప్ -1 ఫలితాల్లో డి.ఎస్.పి ఉద్యోగం సాధించిన మేకల సూర్య ప్రకాశ్ రెడ్డి ని సన్మానిస్తున్న ఐ జి రమేష్ రెడ్డి



మస్తీ పురం లోని ఐ జి రమేష్ రెడ్డి స్వగృహంలో ఆయనను సన్మానిస్తున్న ఈర్ల దీన్నే గ్రామస్తులు



సూర్య ప్రకాశ్ రెడ్డికి స్వీటు తినిపిస్తున్న ఐజి రమేష్ రెడ్డి

అమరచింత, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామానికి చెందిన మేకల వసంత రెడ్డి కుమారుడు మేకల సూర్య ప్రకాష్ రెడ్డి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో డిఎస్పీ ఉద్యోగం సాధించారు. గ్రూప్-1 ఉద్యోగ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు హైదరాబాద్ నగరంలో సీఎం రేవంత్ రెడ్డి అందజేసిన ధ్రువీకరణ పత్రాలలో మేకల సూర్యప్రకాశ్ రెడ్డి నియామక పత్రం అందుకున్నారు. శుక్రవారం అమరచింత మండలం మస్తీపురం గ్రామానికి చెందిన



ఐజి రమేష్ రెడ్డి దంపతులతో సెల్ఫీ తీసుకుంటున్న సూర్య ప్రకాశ్ రెడ్డి కుటుంబ సభ్యులు

ఐ జి ఎం రమేష్ రెడ్డి ని మేకల వసంత రెడ్డి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. డీఎస్పీ ఉద్యోగం సాధించిన మేకల సూర్యప్రకాశ్ రెడ్డి ని ఆయన తండ్రి వసంత రెడ్డి ఐజి రమేష్ రెడ్డికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి డిఎస్పీ ఉద్యోగం సాధించిన సూర్య ప్రకాష్ రెడ్డిని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతం నుండి డిఎస్పి ఉద్యోగం సాధించటం పట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ని ఐ జి రమేష్ రెడ్డి అభినందించారు. ఐజి రమేష్ రెడ్డిని కలిసిన వారిలో మేకల వెంకట్ రెడ్డి, మేకల అంజిరెడ్డి, మేకల వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



విక్రమ్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జంగా రాఘవరెడ్డి

# విక్రమ్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

జనగామ, అక్టోబర్ 03 (ప్రభాత ఉదయం) : పాలకుర్తి నియోజక వర్గం సన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుందూరు విక్రం రెడ్డి తండ్రి కుందూరు భీష్మారెడ్డి శుక్రవారం మృతి చెందాడు. మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మృతుడు భీష్మారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి విక్రం రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించి ధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం జంగా రాఘవరెడ్డి తండాల అమృతమ్మ కొద్ది రోజుల క్రితం మరణించగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.





రైతులకు అవగాహన కల్పిస్తున్న కేంద్ర పశుసంవర్ధక శాఖ అధికారులు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## కేంద్ర పశు సంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి జాయింట్ సెక్రటరీ కే. గురుమూర్తి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) జాతీయ ఉచిత కృత్రిమ గర్భధారణ కార్యక్రమం కేంద్ర పశు సంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి జాయింట్ సెక్రటరీ కే. గురుమూర్తి ఆధ్వర్యంలో నీతి ఆయోగ్ ఆస్పిరేషల్ బ్లాక్ లో ఉన్న గట్టు మండలంలోని తుమ్మలచెరువు, జోగన్ గట్టు, తారపురం, ఎల్లందొడ్డి గ్రామాలలో శుక్రవారం నిర్వహించారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో (%చీూణజూ%) గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం , రాష్ట్రీయ గోకుల్ మిషన్ (%=+వీ%) లో భాగంగా ఉన్న జాతీయ ఉచిత కృత్రిమ గర్భధారణ కార్యక్రమం గురించి, ఈ కేంద్ర ప్రభుత్వ పథకాలు ఉచింతగా రైతులకు చేరుతున్నాయా, ఈ పథకాల ద్వారా పశుపోషకులు లబ్ది పొందుతున్నార లేదా అని రైతుల నుండి సమాచారం తెలుసుకున్నారు. వీరి వెంట గద్వాల జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి.వెంకటేశ్వర్లు, గట్టు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ చెన్నయ్య, జిల్లా నీతి ఆయోగ్ కో ఆర్డినేటర్ అఫ్జల్, డాక్టర్లు నవీన్ చంద్ర, ప్రియాంక, పశువైద్య సిబ్బంది పృథ్వి, కనక రాజు, ఖాజా, భీమన్న, గోపాలమిత్రలు పరమేష్ నాయుడు, మహేష్, ఎన్.జి.ఓ భవిష్యభారత్ సిబ్బంది వెంకటేశ్వర్లు, అక్బర్ పాల్గొన్నారు.



# సేవా దృక్పథంతో వాలంటీర్లు పనిచేయాలి

## హెచ్ఎం వెంకటేశ్వర్లు విచ్చేశారు

## కొత్తపల్లి , గుంటిపల్లి గ్రామాలలో ఎన్ ఎస్ ఎస్ శీతాకాల శిబిరాలు ప్రారంభం

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) ప్రభుత్వ జూనియర్ కళాశాల(కో-ఎడ్యుకేషన్) గద్వాల ఎన్ఎస్ఎస్ క్యాంప్ యూనిట్ 1%d%2 శీతాకాల శిబిరాలు కొత్తపల్లి , గుంటిపల్లిలో ప్రారంభోత్సవం జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు విచ్చేశారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు సేవా దృక్పథం అలవర్చుకోవాలని కొత్తపల్లి గుంటుపల్లి గ్రామాలలో నిరక్షరాస్యులకు అక్షరాస్యత ప్రాధాన్యత తెలియజేసి వారికి విద్య పట్ల అవగాహన పెంచాలి. మత్తుమందులకు బానిసలు కాకుండా వాటి యొక్క దుష్ప్రభావాలను వారికి తెలియజేసి చైతన్య పరచాలని హరితహారం లో భాగంగా చెట్లను నాటి గ్రామాలలో పర్యావరణాన్ని కాపాడడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయాలని మరుగుదొడ్ల యొక్క ప్రాధాన్యత బాల్య వివాహాలు చేయకూడదని వాటిపట్ల అమ్మాయిలకు చాలా ఇబ్బంది కలుగుతాయని వాటి మీద స్త్రీలను చైతన్య పరచాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ బోరవెల్లి పవన్ కుమార్ ఈరేషం వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కడవెండిలో తెలంగాణ టైగర్ నల్ల నర్సింహులు 98 జయంతి వేడుకలు

## విష్నూర్ దొర, దేశముఖ్ గుండాలను, భూస్వాములను గడగడలాడించిన వీరుడు:సిపిఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు 99 వ జయంతి సందర్బంగా నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

జనగామ, అక్టోబర్ 03 (ప్రభాత ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, కడవె%శీ%డి ముద్దుబిడ్డ నల్ల నరసింహులు 99వ జయంతి సందర్భంగా, గురువారం సిపిఐ, బిఆర్ఎస్, వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో వారి స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా సిపిఐ పార్టీ దేవరుప్పుల మండల కార్యదర్శి జీఫీ ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు విష్నూర్ దొర, దేశముఖ్ గుండాలను, భూస్వాములను గడగడలాడించిన విరుడన్నారు. ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల ప్రాంత ప్రజలలో పోరాట స్ఫూర్తిని నింపి దాని నలువైపుల ఉద్యమ వ్యాప్తికి కృషి చేసి,సుదీర్ఘ కాలం జైలు జీవితం గడిపి జీవితం మొత్తం ప్రజల కోసం అంకితం చేసిన నిఖర్సయిన కమ్యూనిస్టు పోరాట యోధుడన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలిచిన మహనీయులని, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా రైతులు, కూలీల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని గుర్తుచేశారు. ఆయన చూపిన త్యాగమార్గం, సమానత్వం, నూతన సమాజం కోసం చేసిన పోరాటం నేటికీ యువతకు స్ఫూర్తినిస్తోందని అన్నారు. అయన పోరాట జ్ఞాపకాలు తెలంగాణ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని, వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి రైతు సంఘం జిల్లా నాయకులు బెజగం ఎల్లయ్య సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పెద్ది యాదగిరి, ఉప్పలయ్య, ఐలయ్య, వారి వారసులు నల్ల యాదగిరి వీరస్వామి, ఉపేందర్ రామచంద్రు, రామచొక్కం రమేష్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు సిద్ధం కావాలి

## ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## లిగట్టు, కె.టి దొడ్డి మండల నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి (గట్టు), అక్టోబర్ 3(ప్రభాత ఉదయం)స్థానిక సంస్థల ఎన్నికలు సిద్ధం కావాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గద్వాల నియోజకవర్గం లో గట్టు, కె.టి దొడ్డి మండల కేంద్రము లో మండలంలోని స్థాయిలో నాయకులు కార్యకర్తలు సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ...మన మండలం మన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బలపర్చిన అభ్యర్థిని గెలిపించి మన గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుంది కాబట్టి గ్రామంలో ప్రతి చోట చర్చను పెట్టాలి గతంలో నాయకులు గ్రామాలను ఏ విధంగా చూసేవారు ఎమ్మెల్యే గెలిచిన ఈ ఏడేళ్ల కాలంలో గ్రామంలో ఎంత అభివృద్ధి చేశారు తన వంతు సహకారంతో ప్రభుత్వాల



నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

సహకారతో అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి మంచి సమర్థవంతమైన నాయకులను ఎంపిక చేసి గెలిపించుకుని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కి నాయకత్వంలో గ్రామాలలో మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేసే నాయకుని గెలిపించుకోవాలని తెలిపారు. గ్రామాలలో వర్గ విభేదాలు ఎన్ని ఉన్న వాటిని పక్కకు పెట్టి ఎమ్మెల్యే గారు బలపరిచిన అభ్యర్థిని గెలిపించి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కి కానుకగా తీయాలి అప్పుడే మన గ్రామం లో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గ్రామం మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ...త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడం జరుగుతుంది కాబట్టి గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి పిలుపునిచ్చారు. నా ఎమ్మెల్యే ఎన్నికలలో నా గెలుపు కోసం కృషిచేసి నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడు మీ ఎన్నికలు స్థానిక సమస్య ఎన్నికలు రావడం జరిగింది. ప్రతి ఒక్కరికి అవకాశాలు వచ్చే విధంగా వారి గ్రామాల రిజర్వేషన్లు అనుకూలంగా స్థానిక నాయకత్వం బట్టి ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచుల అభ్యర్థులను గెలిపించి భవిష్యత్తులో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ప్రతి ఒక్క కార్యకర్తలు గుండెల్లో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత నాదే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకంజ

### నాయకత్వ లేమీ యే కారణం

### ప్రజలు పశ్చాతాప పడుతున్నారు: సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి



కుమారుడు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి మాట్లాడుతున్న బీజేపీ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి

రాజేంద్రనగర్, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో 20 ఏళ్లు వెనకబడిపోయిందని సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మైలార్ దేవుపల్లిలో గల ప్రగతి కాలనీలో ఆయన స్వగృహంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి , కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాత్రికేయులతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీశైలం రెడ్డి మాట్లాడుతూ... రాబోయే 20 ఏళ్లలో మార్పు తీసుకురావాలని అది విద్య తోనే సాధ్యమవుతుందని అన్నారు . విద్యా సంస్థలను అభివృద్ధి చేయడానికి పునాదులు వేయడానికి శ్రీకారం చుట్టామని అయితే ప్రజలు అధి గ్రహించకుండా ప్రజల బాగోగులు పట్టని ప్రజాప్రతినిధిని ఎన్నుకున్నందుకు వెనకబడి పోయామని అన్నారు . అందుకు ప్రజలు పశ్చాతాప పడుతున్నారని గుర్తు చేశారు. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రజాప్రతినిధులు స్వార్థ ప్రయోజనాల కోసం నగరానికి అతి చెరువులో ఉన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏ మాత్రం ఆలోచించకపోవడం బాధాకరమన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుండాల్సింది పోయి కనీసం వసతులు కూడా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అభిప్రాయపడ్డారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రముఖులు నివాసాలు ఉండే ప్రాంతంగా అభివృద్ధికి నోచుకుందని అయితే ఆ స్థాయిలో ప్రజలు నివాసం ఉండే ప్రాంతాలు అభివృద్ధి జరగక ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అనే చందాగా ఉందన్నారు . రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా లేక ప్రజలు అవస్థల పాలవుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధి ప్రజల నుంచి గెలిచి ప్రజల కోసం పనిచేయాల్సింది పోయి స్వార్థం కోసం అభివృద్ధిని విస్మరించి ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు.



మాజీ మంత్రి సబితా రెడ్డి తో రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు

## మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 3(ప్రభాత ఉదయం)రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి , డి. రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిని శ్రీనగర్ కాలనీలో సబితా రెడ్డి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు . సవితా రెడ్డికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ నాయకులు జె. చిత్తారి, నోముల రాము యాదవ్, పచ్చ శ్రీనివాసులు , మహేందర్ ముదిరాజ్, శివ ముదిరాజ్, ఈ. ప్రవీణ్, శ్రీ జగదీష్, గంజి రాజు, శివారెడ్డి,సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఉపేందర్ యాదవ్ తదితరులు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డి నాయకులకు జమ్మి బంగారం ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మైలార్ దేవుపల్లి డివిజన్ నాయకులు

## ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు . దసరా పండుగ సందర్భంగా తనను కలవడానికి వచ్చిన నియోజకవర్గం ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించడానికి కార్యకర్తలు ఐకమత్యంగా పనిచేయాలన్నారు. నాలుగు పర్యాయాలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు సదా రుణపడి ఉంటానన్నారు.




మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ముత్యాలు యాదవ్...

## మహాత్మా గాంధీ చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి:

### మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్ మున్సిపల్) అక్టోబర్ 03 శుక్రవారం (ప్రభాత ఉదయం ): మహాత్మా గాంధీ చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ అన్నారు. గురువారం జరిగిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘట్కేసర్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మామిండ్ల ముత్యాల యాదవ్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హింసను విడనాడి మహాత్మా గాంధీ చూపిన శాంతి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సంఘం ఘట్కేసర్ మండల మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, ఘట్కేసర్ మార్కెట్ కమిటీ సభ్యులు సిహెచ్ మచ్చేందర్ రెడ్డి, %దీ% బ్లాక్ %బాజ% సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరూక్ బాయ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే నర్సింగరావు, తోక మల్లేష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు బురుగు చంద్రశేఖర్ గుప్తా, బొచ్చు నాగేష్ గుప్తా, తేలు కుంట్ల శ్రీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ మచ్చబొల్లారంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన కార్పొరేటర్ జితేంద్రనాథ్

## మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం: జితేంద్రనాథ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ మున్సిపాలిటీ ) అక్టోబర్ 03 శుక్రవారం ( ప్రభాత ఉదయం ) అల్వాల్ మున్సిపాలిటీ పరిధి మచ్చ బొల్లారంలో కాలనీవాసులు గాంధీ జయంతి వేడుకలకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ జితేంద్రనాథ్ పాల్గొని మచ్చ బొల్లారం లోని గాంధీ విగ్రహానికి మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలని ఆయన కాలనీవాసులు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంత రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, శకుంతల నాయుడు, స్వామి, నాగేశ్వరరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు

## మా కుటుంబానికి అండ

### ప్రజల ప్రేమ మరువలేనిది :

### మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి



రాజేంద్రనగర్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గం మా కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉండి వారి ప్రేమను పంచుతున్నారని, భవిష్యత్తులో కూడా ఆ ప్రేమ అలాగే కొనసాగుతుందని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. దసరా పండుగ ను పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి తనను కలవడానికి వచ్చిన నాయకులకు ఆమె విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. 40 సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలు ఇంద్రారెడ్డి కుటుంబానికి అండగా ఉన్నారని , వారి ప్రేమను పంచుతున్నారని గుర్తు చేశారు. రాబోయే రోజులలో కార్తీక్ రెడ్డికి అండగా నిలిచి భవిష్యత్ నాయకున్ని తయారు చేయాలని కోరారు. తమ కుటుంబం ఎల్లప్పుడూ ప్రజల కోసమే ఆలోచిస్తుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ కు ఎన్నికైన నూతన పాలక మండలి సభ్యులు

## నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షునిగా మంగళారం శ్రీనివాస్

బుద్వేల్, అక్టోబరు 3 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షునిగా మంగళారం శ్రీనివాస్ నియమితులైనారు. ఉపాధ్యక్షులుగా జి. మురళీ మోహన్, పి.రవీందర్, ప్రధాన కార్యదర్శిగా శ్యామల గంగాధర్, సంయుక్త కార్యదర్శులుగా జి.యశ్వంత్ (నాని), ఈ శ్రీకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.హరినాథ్. క్రీడల కార్యదర్శిగా ఎం.ప్రవీన్ కుమార్, సాం స్కృతిక కార్యదర్శిగా డి.నర్సింహ్మారాజు, కోశాధికారిగా ఎం. వినయ్ కుమార్, ఉప కోశాధికారిగా ఎం.సాయి. సందీప్ లు నియమితులైనారు. ఈ ఎన్నికలు క్లబ్ పూర్వ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల వెంకటేశ్, ఎస్ వెంకటేశ్, కోశాధికారి జి. వేణుగోపాల్, క్లబ్ వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ వి.శ్రీరాములు, వి.లక్ష్మీనారాయణ, ఎస్ శ్యాందాస్, ఎస్ జగదీశ్వర్, మాజీ అధ్యక్షులు ఎం ఎ నయీమ్, పి.ఈశ్వర్. బి.పద్మారావు. వి.యాదగిరి ల ఆధ్వర్యంలో జరిగాయి.

దసరా ఉత్సవాల్లో భాగంగా షమీ పూజలో పాల్గొన్న అబ్బసాని యాదగిరి యాదవ్ దంపతులు...




## అంబరాన్నంటిన తెలంగాణ దసరా సంబరాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఘట్కేసర్ మున్సిపల్ ) అక్టోబర్ 03 శుక్రవారం ( ప్రభాత ఉదయం ) :- సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా ఘట్కేసర్ లోని గురుకుల కళాశాల మైదానంలో రావణ దహన కార్యక్రమం మాజీ సర్పంచ్ జన చైతన్య సేవాసమితి వ్యవస్థాపకులు అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పెద్దల సమక్షంలో అబ్బసాని యాదగిరి యాదవ్ దంపతులు షమీ పూజ జరిపి దసరా వేడుకలను ప్రారంభించారు. వేడుకల్లో జంబి ఆకును అందించి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని సంబరాల్లో తెలియాడారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



తోటకూర వై యాదవ్, అజయ్ యాదవులకు స్వీట్స్ అందించి దసరా శుభాకాంక్షలు తెలిపిన ముల్లి జంగయ్య యాదవ్

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబమే దసరా పండుగ

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర బజ్జేష్ యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్ మున్సిపల్) అక్టోబర్ 03 శుక్రవారం ( ప్రభాత ఉదయం ) :- తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రతిబింబమే దసరా పండుగ అని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర బజ్జేష్ యాదవ్ అన్నారు. దసరా వేడుకలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవులను వారి నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మేకల దాసు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫారూఖ్, మైసమ్మ గుట్ట మాజీ చైర్మన్ చిత్తారి, నాయకులు పెట్రోల్ పంపు బాలరాజు, యూత్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, దామోదర్ రెడ్డి, మణికంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు రఫీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608